క్లుప్తంగా

బల్దియాలో వంద రోజుల ప్రణాళిక


స్టాళ్లను పరిశీలిస్తున్న కమిషనర్ మోహన్

మెట్‌పల్లి: మున్సిపాలిటీలో జూన్ 2 నుంచి సెప్టెంబర్ 10 వరకు నిర్వహించే వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ మోహన్ సిబ్బందికి సూచించారు. కార్యాలయంలో సోమవారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సిబ్బందితో కలిసి పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. పారిశుధ్య సిబ్బందికి ఆప్రాన్‌లను పంపిణీ చేశారు. మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి, ఆర్‌ఐ అక్షయ్, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, జేఏఓ రమేష్, టీఎంసీ సోమిడి శివ తదితరులున్నారు.

రేషన్‌డీలర్లు అవకతవకలకు పాల్పడితే చర్యలు


తహసీల్దార్‌ను సన్మానిస్తున్న రేషన్ డీలర్లు

ఇబ్రహీంపట్నం: రేషన్‌డీలర్లు అవకతవకలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ వరప్రసాద్ అన్నారు. తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన వరప్రసాద్‌ను మండల రేషన్ డీలర్లు సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో తహసీల్దార్ మాట్లాడారు. తాను సివిల్ సప్లయ్ నుంచే వచ్చానని నాకు లోసుగులు అన్ని తెలుసునని రేషన్ షాపులపై ఎలాంటి ఫిర్యాదు వచ్చినా సహించనన్నారు. స్టాక్ రిజిష్టర్‌లలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, తేడాలు ఉండకూడదని, ఈ పాస్ యంత్రాలలో ఎమైన లోపాలు ఉంటే వెంటనే టెక్నిషియన్‌లకు తెలియజేయాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు నర్సయ్య, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రి అభివృద్ధికి సహకారం అభినందనీయం


వీల్‌చైర్, ఫ్యాన్ అందజేస్తున్న సభ్యులు

రాయికల్: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రికి లయన్స్‌క్లబ్ చొరవతో వీల్‌చైర్, స్టాండ్ ఫ్యాన్లు ఇవ్వడం అభినందనీయమని మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు అన్నారు. సోమవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కాటిపల్లి రాంరెడ్డి స్టాండ్ ఫ్యాన్, తాటిపాముల వెంకటి కుమారులు వీల్‌చైర్‌ను అందజేశారు. కార్యక్రమంలో సూపరిండెంట్ శశికాంత్‌రెడ్డి, వైద్యులు రజిత, అనిల్, శ్రీకాంత్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మచ్చ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు


పురస్కారాలు అందుకున్న విద్యార్థులు

రాయికల్: పట్టణంలోని పద్మశాలీ సేవా సంఘ భవనంలో సోమవారం పోపా ఆధ్వర్యంలో పదో తరగతి, ఇంటర్, మెడిసిన్, ఇంజినీరింగ్‌లో అత్యధిక ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానించి పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ అనంతం, పోపా అధ్యక్షుడు ఎలిగేటి రాజ్‌కిశోర్, బుట్ట సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు కొక్కుల రాజేశ్, ప్రధాన కార్యదర్శి దండె గోవర్దన్, ఎంఈవో శ్రీపతి రాఘవులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, యువజన సంఘం, మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

ఇబ్రహీంపట్నం: 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో పాఠశాల టాపర్‌గా నిలిచిన ఎస్. లహరి, ఎస్ వర్ధినిలను మండలంలోని వర్షకొండ జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పోనకంటి వెంకట్, నాయకులు తుక్కరం సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్, హెచ్‌ఎం రాజేందర్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


జగిత్యాల ఇందిరాభవన్‌లో జెండా ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

జగిత్యాలటౌన్/జగిత్యాలరూరల్/కోరుట్ల/కోరుట్ల రూరల్/కథలాపూర్/రాయికల్/మల్లాపూర్/ఇబ్రహీంపట్నం/సారంగాపూర్/బుగ్గారం/పెగడపల్లి/మల్యాల/మెట్‌పల్లి/ధర్మపురి: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, పాఠశాలల్లో, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా కేంద్రం, మండల కేంద్రాలు, గ్రామాల్లో జాతీయ జెండాలు ఆవిష్కరించి వేడుకలు ఘనంగా జరిపించారు. స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.


రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో జగిత్యాల రూరల్ తహసీల్దార్, ఉద్యోగులు


కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో జెండావిష్కరణ


ఇబ్రహీంపట్నంలో తహసీల్దార్..


కథలాపూర్‌లో మండల పరిషత్ కార్యాలయంలో


మల్యాలలో జెండా ఎగురవేస్తున్న ఎంపీడీవో


ధర్మపురిలో కమిషనర్ జెండావిష్కరణ


మెట్‌పల్లిలో జెండావిష్కరిస్తున్న సొసైటీ చైర్మన్


పెగడపల్లిలో జెండావందనం


బుగ్గారంలో జెండావిష్కరణ


మల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో..


రాయికల్ తహసీల్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్


సారంగాపూర్ మండలపరిషత్ కార్యాలయంలో..

అన్ని దానాల కన్నా విద్యాదానం గొప్పది

• ఎమ్మెల్యే సంజయ్‌కుమార్


విద్యార్థులు, వెలమ నాయకులతో ఎమ్మెల్యే

జగిత్యాల: అన్నిదానాలకన్నా విద్యాదానం గొప్పదని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. సోమవారం వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో 2024–25 విద్యా సంవత్సరానికి గాను ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు. విద్యతోనే అన్ని రంగాల్లో రాణించే అవకాశం ఉందని, చదువులో రాణించి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని తనవంతుగా, సంఘం తరుపున సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సాగర్‌రావు, ప్రధాన కార్యదర్శి గోపాల్‌రావు, పురుషోత్తంరావు, రాంచందర్‌రావు, సుధాకర్‌రావు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్‌ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న పద్మశాలీ నాయకులు

కోరుట్ల: ఆచార్య కొండా లక్ష్మణ్ బాపును తెలంగాణ జాతి పితగా ప్రకటించాలని పద్మశాలీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని పద్మశాలీ సంఘ భవనంలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమ నాయకుడు, బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి కోసం కొండా లక్ష్మన్ బాపు ఎంతో కృషి చేశారని నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జాతి పితగా ఆచార్య కొండా లక్ష్మన్ బాపును ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, కోరుట్ల అధ్యక్షుడు గుంటుక ప్రసాద్, లక్ష్మణ్ బాపు విగ్రహ కమిటీ అధ్యక్షుడు ముల్క ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు సీసీ కెమెరాలు బహూకరణ


సీసీ కెమెరాలు అందిస్తున్న పూర్వ విద్యార్థులు

ఇబ్రహీంపట్నం: మండలంలోని వర్షకొండ ప్రాథమిక పాఠశాలలో 2005–2006లో చదువుకున్న పూర్వ విద్యార్థులు రూ. 16వేల విలువ గల 2 సీసీ కెమెరాలు, డీవీఆర్‌ను హెచ్‌ఎం అచ్చ విజయభాస్కర్‌కు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పోనకంటి వెంకట్, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్, వీడీసీ అధ్యక్షుడు నర్సయ్య, నాయకులు తుక్కరం,గణేష్, రమేష్, పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో విద్యార్థిని సత్తా

మేడిపల్లి: మండల కేంద్రానికి చెందిన చిట్యాల స్ఫూర్తి సోమవారం విడుదలైన జేఈఈ అడ్వాన్స్ 2025 పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణురాలైంది. జేఈఈ అడ్వాన్స్‌డ్ ర్యాంక్ 2270, జేఈఈ మెయిన్స్ ర్యాంక్ 89.10. ఎంసెట్ ర్యాంక్ 6151 అర్హత సాధించి ఆదర్శంగా నిలిచింది.

తహసీల్దార్‌కు సన్మానం


సన్మానిస్తున్న నాయకులు

మల్లాపూర్: మండల తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రమేష్‌గౌడ్‌ను సోమవారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముద్దం శరత్‌గౌడ్, బీఆర్‌ఎస్‌వై మండల అధ్యక్షుడు మ్యాకల సతీష్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి భూ భారతి గ్రామసభలు

మెట్‌పల్లిరూరల్: నేటి నుంచి ఈ నెల 13 తేదీ వరకు మెట్‌పల్లి మండలంలో భూభారతి గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ సోమవారం తెలిపారు.

సారంగాపూర్: సారంగాపూర్ మండలం బట్టపల్లి, బీర్‌పూర్ మండలం , బీర్‌పూర్ ,కొల్వాయి గ్రామాల్లో భూభారతి ఆర్‌ఓఆర్ నూతన చట్టంలో భాగంగా మంగళవారం రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఆయా మండలాల రెవెన్యూ అధికారులు వెల్లడించారు.

కోరుట్ల రూరల్: మండలంలో మంగళవారం నుంచి నిర్వహించే భూ భారతీ రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కృష్ణ చైతన్యా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సుల్లో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు.

ఇబ్రహీంపట్నం : మండలంలోని 17 గ్రామాల్లో మంగళవారం నుంచి ఈ నెల 19 వరకు రెవెన్యూ గ్రామ సదస్సులను 2 టీంలుగా నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వరప్రసాద్ సోమవారం తెలిపారు. టీం 1లో తహసీల్దార్ వరప్రసాద్, టీం2లో డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్ ఉంటారని ఆయన పేర్కొన్నారు.

మల్యాల: భూ సమస్యల పరిష్కారం కోసం మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం నుంచి భూ భారతి గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ వసంత తెలిపారు.

గొల్లపల్లి: భూభారతి కొత్త ఆర్వోఆర్ చట్టంలో భాగంగా గొల్లపల్లి మండలంలో ఈనెల 3 నుంచి 20 వరకు గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. రైతులు భూ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

బీరప్ప ఉత్సవాల్లో పూజలు


ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

మల్యాల: మండలంలోని మానాల గ్రామంలో నిర్వహిస్తున్న బీరప్ప ఉత్సవాల్లో సోమవారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రవిశంకర్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు జనగం శ్రీనివాస్, కురుమ సంఘం అధ్యక్షుడు తిరుపతి, ఉపాధ్యక్షుడు మధు, మాజీ ఉప సర్పంచ్ రాజన్న, శేఖర్, రాకేశ్, తిరుపతి పాల్గొన్నారు.

వేంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు


మొక్కలు నాటుతున్న కమిటీ సభ్యులు

కోరుట్ల: పట్టణంలోని అతి పురాతన శ్రీ వేంకటేశ్వర ఆలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు యతిరాజం నర్సయ్య, ఈవో విక్రం,ధర్మకర్తలు, అర్చకుడు నరసింహాచారి, భక్తులు పాల్గొన్నారు.

మెప్మా ఆధ్వర్యంలో ఉత్పత్తుల మేళా


ఉత్పత్తులను పరిశీలిస్తున్న కమిషనర్

రాయికల్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో సోమవారం ఉత్పత్తుల మేళా ఘనంగా నిర్వహించారు. మెప్మా ఆధ్వర్యంలో రాగిజావ, జొన్నజావ, మినుప వడలు, చీరలు, మగ్గం వర్క్స్ వంటి వస్తువులు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కమిషనర్ మనోహర్‌గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, మాజీ కౌన్సిలర్లు కాంతరావు, మహేందర్‌బాబు, మేనేజర్ వెంకటి, మెప్మా టీఎంసీ శరణ్య పాల్గొన్నారు.

పురాతన శివాలయంలో ప్రత్యేకపూజలు

మల్లాపూర్: మండలంలోని వేంపల్లిలోని పురాతన శివాలయంలో సోమవారం గ్రామాభివృద్ధి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ప్రతి సోమవారం ఆలయ కమిటీ, దాతల విరాళాలతో అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. ఇస్లావత్ భాస్కర్– లావణ్య దంపతుల సహకారంతో అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బిట్ల నరేష్, మాజీ జెడ్పీటీసీ నానం రాజరెడ్డి, ఆలయ కమిటీ, వీడీసీ సభ్యులు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

కళాకారులను ఆదుకోవాలి

మల్యాల: రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా కళాకారుల సంఘం నాయకులు మారంపల్లి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. కాలికి గజ్జె కట్టి ఊరూరా తిరుగుతూ, పాటలు పాడుతూ ప్రజలను చైతన్య పరిచి,రాష్ట్ర సాధన ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో కళాకారుల పాత్ర ఎనలేనిదని అన్నారు. రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన కళాకారులు కుటుంబాలను గుర్తించి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతోపాటు రాజీవ్ యువ వికాసం పథకం కింద రుణాలు మంజూరు చేసి, ఆదుకోవాలని మారంపల్లి లక్ష్మణ్ కోరారు.

కుమ్మరిపల్లిలో బడిబాట కరపత్రం ఆవిష్కరణ

రాయికల్: మండలంలోని కుమ్మరిపల్లి ప్రభుత్వ పాఠశాలల గురించి వివరిస్తూ రూపొందించిన కరపత్రాన్ని సోమవారం గ్రామపంచాయతీలో గ్రామ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం అభయ్‌రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సేవల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు చింతలపల్లి స్వప్న, ఉడుత నందయ్య, గుమ్మడి భూమయ్య, మాజీ ఎంపీటీసీ దొంతి నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు పూర్తి

రాయికల్: మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాట్లు చేసిన 25 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తయినట్లు తహసీల్దార్ గణేశ్ సోమవారం తెలిపారు. 3836 మంది రైతుల నుంచి 2,09,174 క్వింటాళ్ల ధాన్యాన్ని సేకరించినట్లు పేర్కొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

రాయికల్: మండలంలోని ధర్మాజీపేట గ్రామానికి చెందిన కాయితి శంకర్ ఇటీవల అమెరికా యూనివర్సిటీలో డాక్టరేట్ అవార్డు పొందగా, సోమవారం గ్రామపంచాయతీ ఆవరణలో యూనివర్సిటీ సభ్యులు కాయితి శంకర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాలకుర్తి వెంకటేశ్, మ్యాకల వినోద్, రమేశ్, రాకేశ్, మహేశ్, రాజేశ్, నవీన్, శ్రీను, నర్సయ్య, రంజిత్ పాల్గొన్నారు.

మెట్‌పల్లి నుంచి అరుణాచలంకు ఆర్టీసీ బస్సు

మెట్‌పల్లి: మెట్‌పల్లి నుంచి అరుణాచలం యాత్రకు ఈ నెల 9న ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ దేవరాజు సోమవారం తెలిపారు. మధ్యాహ్నం బస్‌స్టేషన్ నుంచి బయలుదేరి కాణిపాకం, గోల్డెన్ టెంపుల్‌ల మీదుగా 10న రాత్రి అరుణాచలం చేరుకుంటుందన్నారు. 11న గిరి ప్రదక్షిణ అనంతరం తిరిగి సాయంత్రం అక్కడి నుంచి బయలుదేరి 12న ఉదయం మెట్‌పల్లికి చేరుకుంటుందని, టిక్కెట్ ధర పెద్దలకు రూ.5వేలు, పిల్లలకు రూ.4వేలు ఉంటుందని తెలిపారు. అడ్వాన్స్ బుకింగ్ కోసం 9948941541, 7382848630 నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని పేర్కొన్నారు.

రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో కోరుట్ల విద్యార్థి ప్రతిభ

కోరుట్ల: మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఘట్‌కేసర్‌లో జరిగిన 39వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ తైక్వాండో ఛాంపియన్ షిప్ 2025 పోటీల్లో కోరుట్ల విద్యార్థి ఎండీ. ఖాజా సుభానొద్దీన్ కాంస్య పతకం సాధించారు. జిల్లా స్థాయిలో బంగారు పతకం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా సుభానొద్దీన్‌ను పలువురు అభినందించారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

ఇబ్రహీంపట్నం: మండలంలోని ఎర్రాపూర్ తండాలో సోమవారం విద్యుత్‌ఘాతంతో ఆవు మృతి చెందింది. మాలవాత్ రాజేందర్‌కు చెందిన ఆవు మేత మేస్తుండగా విద్యుత్ స్తంభానికి విద్యుత్ సరఫరా కావడంతో షాక్‌తో అక్కడిక్కడనే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆవు మృతి చెందడంతో మాలవత్ రాజేందర్, భార్య ప్రమీల బోరున విలపించారు. సంఘటన స్థలానికి ట్రాన్స్‌కో దేశ ప్రశాంత్ వచ్చి పరిశీలించారు.ట్రాన్స్‌కో అధికారులు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధిత రైతు వేడుకున్నాడు.

దరఖాస్తుల ఆహ్వానం

మల్యాల: మండలంలోని నూకపల్లి మోడల్‌స్కూల్‌లో 2025–26 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న పీజీటీ ఇంగ్లిష్, టీజీటీ హిందీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆదిత్య తెలిపారు. పీజీటీ ఇంగ్లిష్‌కు సంబంధిత సబ్జెక్టులో పీజీతోపాటు బీఈడీ పూర్తి చేసి ఉండాలని, టీజీటీ హిందీకి డిగ్రీతోపాటు బీఈడీ పూర్తిచేసి ఉండాలని సూచించారు. గంటల ప్రాతిపదికన భర్తీ చేసే పోస్టులకు ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 6 న ధృవీకరణ పత్రాలు నూకపల్లి మోడల్‌స్కూల్‌లో సమర్పించాలని సూచించారు.

ఎస్సీ హస్టల్‌లో ప్రవేశాలకు..

రాయికల్: పట్టణంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రాయికల్ వసతి గృహ సంక్షేమాధికారి రాగుల రాజ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3 నుంచి 10వ తరగతి చదువుతున్న బాలురు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాల కోసం 98493 99243 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

జెండా ఎగిరేశారు.. వెళ్లి పోయారు..


గ్రామ పంచాయతీలో ఖాళీగా కుర్చీ

కోరుట్ల రూరల్: మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. అన్ని గ్రామ పంచాయతీల్లో స్థానిక కార్యదర్శులు జాతీయ జెండాలను ఎగురవేశారు. అనంతరం యథావిధిగా తమ కార్యకలాపాలను నిర్వహించారు. కానీ అయిలాపూర్, యూసుఫ్‌నగర్ గ్రామాల్లో ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు ఉదయం 9.30 గంటలకే జాతీయ జెండాలను ఎగుర వేసి ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకుండానే ఉదయం 10.30కి వెళ్లి పోయారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సెలవు ప్రకటించక పోయినప్పటికీ కార్యదర్శులు మాత్రం తమకు తామే సెలవు తీసుకొని వెళ్లి పోయారు. ఆయా కార్యాలయాలకు వచ్చిన వారు వెనుదిరిగి పోయారు.